**Series SMA**

**Code No. 7**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains 4 printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* — *మొత్తం మార్కులు : 100*

*Time allowed : 3 hours* — *Maximum Marks : 100*

## విభాగం - ఎ

**1.** (అ) ఈ కింది పద్య పాదాలలో ఒక దానికి గణవిభజన చేసి పద్యలక్షణాలతో సమన్వయం చేయండి : *1×5=5*

(i) 'ఓటయొకింతయేనియు సుయోధను చిత్తమునందు లేదు నీ'

(ii) 'ముడుచుకొందురు ముచ్చట ముడుల మమ్ము.'

(ఆ) కింది అలంకారాలలో రెండింటిని సోదాహరణంగా వివరించండి : *2×5=10*

(i) ఉపమాలంకారం

(ii) శ్లేషాలంకారం

(iii) ఉత్ప్రేక్షాలంకారం

2. ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి : *7*

It is only senses that bring us good or bad. Hence controlling the senses should be our top-priority. You often express your inability thinking 'is it possible for us'. I am emphatically saying that it is possible, provided you make an effort with firm determination. When you are able to please God and obtain His grace, sense control is not a big task. The senses are very trivial things. Unless you are able to control the senses you do not deserve to be called a human being. To be born as a human being is a rare gift of God. Having obtained the rare gift, one has to evolve himself into a noble human being.

## విభాగం - బి

3. కింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×2=10*

భట్టుమూర్తి రచనలలో శ్రేష్ఠమైనదియు ఆంధ్ర వాఙ్మయమునకలంకారమని చెప్పదగినదియునగు ప్రబంధము వసుచరిత్రము. ఇది రామరాయల తమ్ముడును, తాళికోట యుద్ధమైన పిమ్మట విజయనగర రాజ్యము నేలినవాడును అగు తిరుమల రాయల కంకితము చేయబడినది. వసుమహారాజు శుక్తిమతీకోలాహలపర్వతముల పుత్రికయైన గిరికను వలచి పెండ్లియాడిన వృత్తాంతమిందలి కథ. భట్టుమూర్తి కథను మహాభారతము నుండి గ్రహించి యెడనెడ వర్ణనములను చేర్చి ఈ మహాప్రబంధమును నిర్మించెను. ఇందు కథా రామణీయకమంతగా కానరాదు కాని కవితా పాండిత్య ప్రకర్షయందును, భావోన్నతి యందును, రసపోషణము నందును, శ్లేషధ్వని కల్పన యందును ఇది అద్వితీయముగా నుండును. ప్రబంధలక్షణములన్నియు ఇందు కానవగును.

*ప్రశ్నలు :*

(i) వసుచరిత్ర మందలి కథయేది ?

(ii) వసుచరిత్ర ఎవరికంకితం చేయబడినది ?

(iii) గిరిక తల్లిదండ్రు లెవరు ?

(iv) వసుచరిత్రను అద్వితీయ మొనర్చిన గుణము లేవి ?

(v) వసుచరిత్ర మందలి కథ యేగ్రంథం నుండి గ్రహింపబడినది ?

## విభాగం - సి

4. ఈ కింది వానిలో ఏదేని ఒక విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×10=10*

   (i) వాతావరణ కాలుష్యం - నివారణోపాయాలు

   (ii) కుటీర పరిశ్రమలు

   (iii) సెల్‌ఫోన్ వాడుక - లాభనష్టాలు

## విభాగం - డి

5. ఈ కింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాల్ని వివరించండి : *1×4=4*

   (i) అయ్యా ! నువ్వు సరస్వతికి మామగారివి, నాకు విద్య దయచెయ్యి.

   (ii) నిరుద్యోగ దౌర్భాగ్యం దేశంలో ఇంకా ఎంత సంక్షోభాన్ని కలిగిస్తుందో చూడండి.

6. కింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి : *2×5=10*

   (i) అజంతాచిత్రాలలోని బుద్ధుని జాతక కథ విశేషాలు తెల్పండి.

   (ii) అన్నమయ్య బాల్యం గురించి రాయండి.

   (iii) తిలక్ కవిత్వంలోని సౌందర్యాన్ని వివరించండి.

7. ఈ కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

   (i) 'పగ' నాటిక కాలంకాటి సామాజిక పరిస్థితులు.

   (ii) వార్డెన్ పాత్ర చిత్రణ.

8. ఈ కింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థతాత్పర్యాలను రాయండి : *1×8=8*

   (i) గాలిని గౌరవింతుము సుగంధము పూసి, సమాశ్రయించు భృం
   గాలకు విందు సేసెదము కమ్మని తేనెలు, మిమ్ముబోంట్లనే
   త్రాలకు హాయి గూర్తుము, స్వతంత్రుల మమ్ముల స్వార్థబుద్ధితో
   తాళుము త్రుంపబోవకుము; తల్లికి బిడ్డకు వేఱుసేతువే.

(ii) ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడి గ్రమ్మన విడ్చి వెంద్రుకల్
దా వలచేతc బూని యసితచ్ఛవిcబొల్చు మహాభుజంగ మో
నావిలసిల్లి వ్రేలcగ మనంబునc బొంగు విషాద రోషముల్
గావcగ లేక బాష్పములు గ్రమ్మcగ దిగ్గన లేచి యార్తయై

9. కింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాలను వివరించండి : *1×4=4*

(i) కలిగె నేడిట్టి కష్టంపు చేవు.

(ii) మైల పడిపోయెనోయి నీ మనుజ జన్మ.

10. కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) యజ్ఞదత్తుని వృత్తాంతాన్ని రాయండి.

(ii) ద్రౌపది ఆవేదన స్వరూపాన్ని వివరించండి.

11. ఈ కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) 'నవల' లక్షణాలను తెలుపుతూ ఏదేని ఒక నవలను గూర్చి పరిచయం చేయండి.

(ii) శతకలక్షణాలను తెల్పి, ఏదేని ఒక నీతిశతకాన్ని సోదాహరణంగా వివరించండి.

12. ఈ కింది కవులలో ఇద్దరిని గూర్చి పరిచయం చేయండి : *2×4=8*

(i) ధూర్జటి

(ii) అల్లసాని పెద్దన

(iii) శ్రీ శ్రీ